بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 04.01.2019 (Telugu)**

## ఈ సంస్థలో చేరినందున పుణ్యులగుటకు, ధర్మబద్ధులగుటకు, ప్రతి దుష్టత్వము నుండి దూరముండుటకు ప్రయత్నించగలరు, రాత్రింబవళ్ళు రోధించుచుండుము, మృదువుగా మాట్లాడుము, పశ్చత్తాపమును అలవర్చుకొనుము, నమాజులలో దుఆలు చేయగలరు

## వఖ్ఫె జదీద్ 62 సంవత్సర ఆరంభపు శుభకరమైన ప్రకటన, ధన త్యాగము చేసిన జమాఅత్ సభ్యుల విశ్వాస భరిత సంఘటనల ప్రస్తావము

**హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 04.01.2019 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు 2019 సం॥ మొదటి శుక్రవారము. కనుక నేను ప్రపంచవ్యాప్తముగా నున్న అహ్మదీయులకు శుభాకాంక్షలు తెలుపుచున్నాను. అల్లాహ్ తఆలా ఈ సంవత్సరమును మన కొరకు శుభదాయకము చేయుగాక! అనంత విజయములను అందించుగాక! కాని ఆచారముగా మాత్రమే మనము శుభాకాంక్షలు తెలుపుకొనుట ఎలాంటి ప్రయోజనము కలిగించదని మనము గుర్తుంచుకోవలెను. ఆచార శుబాకాంక్షల వలన మనము అల్లాహ్ తఆలా ప్రీతిని పొందలేము. నిజమైన వార్షిక శుభాకాంక్షలు ఎమనగా మనము అల్లాహ్ తఆలా మనకు మరొక క్రొత్త సంవత్సరములో అడుగిడుటకు అనుగ్రహించెను. ఈ సంవత్సమరులో మనము మనలోని లోపాలు, బలహీనతలను దూరము చేసుకొనుటకు ప్రతిజ్ఞ చేయవలెను. గత సంవత్సరములో జరిగిన లోపాలు, బలహీనతలను దూరము చేసుకొనుటకు ప్రతిజ్ఞ చేయవలెను. ఏ పవిత్ర మార్పు కొరకు మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ చేసినామో దానిని మనము గతము కంటే ఎక్కువ మనలో కల్పించుకొనుటకు ప్రయత్నింతుము. ఒక అహ్మదీ ఎలా యుండవలెనో తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సందర్భమున ఇట్లనిరి. ఈ సంస్థలో చేరినందున పుణ్యులగుటకు, ధర్మబద్ధులగుటకు, ప్రతి దుష్టత్వము నుండి దూరముండుటకు ప్రయత్నించగలరు, రాత్రింబవళ్ళు రోధించుచుండుము, మృదువుగా మాట్లాడుము, పశ్చత్తాపమును అలవర్చుకొనుము, నమాజులలో దుఆలు చేయగలరు. నమాజుల హక్కులు చెల్లించి, వాటిని అతి శ్రద్ధతో చదివినప్పుడే దుఆలు ఆమోదించబడును. కేవలం మాటలను అల్లాహ్ తఆలా ఇష్టపడడు. విశ్వాసముతో పాటు అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో సత్కర్మలను కూడ ప్రస్తావించెను. ఇసుమంత కూడ పీడనము లేని దానినే సత్కర్మ అనబడును. ఈ ప్రమాణికమును, ఈ ప్రణాళికను మనము ఈ సంవత్సరములో ఆచరించినచో, ఈ విషయములను పొందుటకు తమ శక్తి యుక్తులన్నిటిని వినియోగించుటకు ప్రయత్నించినచో ఈ సంవత్సరం నిశ్చయముగా మనకు శుభ దాయకమగును, అనేక శుభములను కలిగించు సంవత్సరమగును. ఇలా కానిచో నేను చెప్పినట్లు క్రొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుట కేవలం నామ మాత్రమనబడును. క్రొత్త సంవత్సరము ప్రారంభమైన తర్వాత మొదటి రాత్రి తహజ్జుద్, సామూహిక ఫజ్ర్ నమాజ్ చదివి సంవత్సరం మొత్తంలో పుణ్యములు చేసినట్లు కాదు. సాధ్యమైనంత వరకు సంవత్సరం మొత్తంలో ప్రయత్నించుట నిజమైన పుణ్యము. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించు గాక! మన వ్యక్తిగత జీవితములో కూడ ఈ సంవత్సరము అనన్య శుభములకు కారణమగుగాక! జమాఅత్ పరంగా కూడ అసాధారణమైన విజయములను మనము చూచెదము గాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను నేటి రెండవ అంశమును ప్రస్తావింతును. సాంప్రదాయము ప్రకారము జనవరి మొదటి లేదా రెండవ ఖుత్బాలో వఖ్ఫె జదీద్ నూతన సంవత్సర ప్రకటన చేయబడును. ధన త్యాగము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్ ప్రత్యేకత. ఎందుకనగా ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పవిత్ర ఖుర్ఆన్, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములు, ఉపదేశముల ఆధారముగా ధన త్యాగపు ఒక విశిష్ట భావము మనకందించిరి. అల్లాహ్ తఆలాకు మన ధనము అవసరమున్నదని కాదు. దీని వలన మనకు లబ్ది కలుగునని, జమాఅత్‌నకు కూడ లబ్ది చేకూరునని

దైవ మార్గములో ఖర్చు చేయాలని పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల అల్లాహ్ తఆలా మనకు సూచించెను. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లనెను. اِنۡ تُقۡرِضُوا اللّٰہَ قَرۡضًا حَسَنًا یُّضٰعِفۡہُ لَکُمۡ وَیَغۡفِرۡ لَکُمۡ ؕ وَاللّٰہُ شَکُوۡرٌ حَلِیۡمٌ (అత్తఘాబున్:18) మీరు అల్లాహ్‌కు ఉచితమైన అప్పు ఇచ్చినచో అతడు దానిని మీ కొరకు పెంచును. మిమ్ములను క్షమించును. అల్లాహ్ గుణాగ్రహీత, సహన శీలుడు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. తన మార్గములో ఖర్చు చేయువారికి అల్లాహ్ తఆలా ఎంతో పెంచి ఇచ్చును. ఈ ధన త్యాగము వలన వ్యక్తిగత ప్రయోజనముతో పాటు జమాఅత్ అభివృద్ధి కూడ జరుగును. అది కూడ అనంతరం సభ్యుల ప్రగతికే దోహదపడును. ఇదే విధంగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. లోభితనము నుండి దూరముండుము. ఈ లోభితనము వల్లనే గత జాతులు నాశనమైనవి. ఇదే విధంగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం మరో సందర్భమున ఇట్లనిరి. అర్థ ఖర్జూరము ఖర్చు చేయు స్థోమతి వున్నను ఖర్చు చేసి అగ్ని నుండి నుండి తప్పించుకొనుము. ఇట్లనిరి. అల్లాహ్ తఆలా మార్గములో చిన్న ఖర్చు కూడ అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు, అగ్ని నుండి మోక్షము పొందుటకు ఉపయోగపడును. కావున ఈ ధన త్యాగములు మనకు ప్రయోజనము కలిగించుటకు ఉపయోగపడును. ధన త్యాగపు ప్రాముఖ్యతను మనకు సూచించుచు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

మీరు ఒక వైపు ధనమును ప్రేమించుచు మరో వైపు అల్లాహ్ తఆలాను కూడ ప్రేమించుట అసాధ్యము. ఒక్క దానిని మాత్రమే ప్రేమించగలరు. కావున అల్లాహ్ తఆలాను ప్రేమించు వాడు అదృష్టవంతుడు. మీలోని ఎవరైనా అల్లాహ్ తఆలాను ప్రేమించుచు, అతని మార్గములో ధనము ఖర్చు చేసినచో ఇతరుల కంటే ఎక్కువ అతని ధనములో అల్లాహ్ తఆలా శుభము కలిగించునని నేను నమ్ముతాను. ఎందుకనగా ధనము స్వయంగా రాదు. అల్లాహ్ తఆలా సంకల్పముతో వచ్చును. అల్లాహ్ తఆలా కొరకు ఎవరైనా కొంత ధనము వీడినచో అతడు దానిని తప్పక పొందును. కాని ధనమును ప్రేమించుచు సరియైన రీతిలో అల్లాహ్ తఆలా మార్గములో సేవ చేయనిచో అతడు తప్పక ఆ ధనమును కోల్పోవును. ధనము మీ ప్రయత్నము వల్లన వచ్చునని భావించకుము. అల్లాహ్ తఆలా తరపున వచ్చును. మీరు కొంత ధనము ఖర్చు చేసి లేదా మరో రకంగా సేవ చేసి అల్లాహ్ తఆలా, అతని ప్రవక్తపై ఉపకారము చేస్తున్నారని భావించకూడదు. ఈ సేవ కొరకు పిలిచి అతడు మీపై ఉపకారము చేసెను. ఈ పని ఆకాశము నుండి జరుగుచున్నదని మీరు నిశ్చయముగా గుర్తుంచుకోగలరు. మీరు చేస్తున్న సేవ మీకే మేలు కలిగించును. అల్లాహ్ తఆలా కృపానుసారము త్యాగము, సేవ పట్ల ఈ స్ఫూర్తి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ చేసినవారు ఎంతో గొప్పగా అర్థము చేసుకున్నారు. అనగా చాలా మంచిగా అర్థము చేసుకున్నారు. కావున అహమహమికతో త్యాగము చేయుటకు శ్రద్ధ చూపుచున్నారు. చాలా కాలము క్రితమే అహ్మదియ్యత్‌ను స్వీకరించిన వారు మాత్రమే కాక క్రొత్తగా బైఅత్ చేసిన వారు కూడ ఈ ధన త్యాగ స్ఫూర్తిని, వాస్తవికతను మంచిగా అర్థము చేసుకుంటున్నారు. కడు బీదకిరములో జీవించుచున్నను ధన త్యాగములో వెనుకంజ వేయుటను ఇష్టపడని వారు కూడ యున్నారు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం హయాంలో వారి అనుచరులు త్యాగములు సమర్పించినట్లే వీరు కూడ త్యాగములు సమర్పించుచున్నారు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అప్పుడు కొందరి గురించి ఇట్లనిరి. నేను నా జమాఅత్ ప్రేమ, వినమ్రత పట్ల ఆశ్చర్యపడుచున్నాను, వారిలో చాలా మంది కొద్ది ఆదాయము పొందువారున్నారు. ఇందుకు మియా జమాలుద్దీన్, ఖైరుద్దీన్, ఇమాముద్దీన్ కశ్మీరి వంటి అనుచరుల ఉదాహరణను వారు తెలిపిరి. వీరు నా గ్రామమునకు సమీపములోనే వుంటారు. ఈ ముగ్గురు సోదరులు బహుశా కూలీ చేసి రోజు 3,4 ఆనాలు సంపాదిస్తారు. కాని క్రమం తప్పకుండా ప్రతి నెల చందా చెల్లిస్తారు, చందాలో పాల్గొంటారు. ఇటువంటి వ్యక్తులు ఇప్పుడు కూడ యున్నారు.

ప్రపంచవ్యాప్తముగా నున్న జమాఅతుల నుండి ధన త్యాగములు చేసిన కొందరి అతి గొప్ప విశ్వాసభరిత సంఘటనలను హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ వినిపించిరి. వారిట్లనిరి. ఘానాలో రమ్‌పోంగ్ నామము గల ఒక మిత్రులున్నారు. వారిట్లు తెలిపిరి. కొన్ని సంవత్సరముల క్రితం నేను నా చదువు గురించి ఐదు వేల పౌండ్లు ఫీస్ చెల్లించాల్సి వుండెను. అప్పుడు నేను పని కూడ చేయుచుంటిని. కాని అప్పుడు నా వేతనము ఎక్కువ లేకుండెను. నేను పన్నెండు నెలల వేతనము కూడబెట్టినను ఇంత డబ్బు అయ్యేది కాదు. ఇంతలోనే నాకు బ్యాంకు నుండి 3 వేల పౌండ్లు ఋణము లభించెను. ఇలా నా వేతనములోని 40% ఋణ కిస్తులు మినహాయించ

బడుచుండెను. అయినను నేను మొత్తం వేతనము ప్రకారముగా చందా చెల్లించేవాడిని. 40% తగ్గుచున్న విషయమును పట్టించుకోలేదు. ఇదిలా వుండగా ఒక రోజు నేను కమాసి మిషన్ వెళ్లగా అక్కడ నున్న సర్కిల్ ప్రచారకులు నా వక్ఫె జదీద్ చందా వాగ్దానమును నాకు గుర్తు చేయించిరి. అప్పుడు నేను కీసలో చేయిపెట్టగా నా వాగ్దానము ప్రకారము నగదు యుండెను. ఈ నగదును చందాలో చెల్లించినచో మిగతా రోజులు ఉద్యోగము కొరకు వెళ్ళుటకు నాకు కిరాయి డబ్బులు వుండవని నేను ఆలోచించితిని. కాని ఆ నగదును నేను సత్వరమే చందాలో చెల్లించి, మిషన్ హౌజ్ నుండి ఇంటికి తిరిగి వచ్చుచుండగా ఫోన్‌లో ఒక సమాచారము బ్యాంకు నుండి వచ్చెను. బ్యాంకు నుండి కొంత నగదు నా ఖాతాలో జమ చేసినట్లు అందులో సమాచారముండెను. చూసుకోగా నేను చందాలో ఇచ్చిన నగదు కంటే 5 రెట్లు ఎక్కువ వున్నట్లు తెలిసినది. నా వేతనము ముందుగానే నా ఖాతాలో వేయబడినందున పొరపాటుగా ఈ నగదు బ్యాంకు నుండి వచ్చివుండవచ్చును, దానిని వారు తిరిగి తీసుకొంటారని భావించితిని. మరుసటి రోజు నేను ఉద్యోగానికి వెళ్ళగా గత నెలల మిగులు నగదు ప్రభుత్వము నుండి లభించినదని నాకు తెలిసినది. అందుకు నేను అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలిపితిని. ఇబ్బంది అగునని తెలిసి కూడ చందా చెల్లించుటకు అల్లాహ్ తఆలా నాకు ధైర్యము నొసంగెను. అప్పటి నుండి నేను నా వాగ్దానములు, చందా చెల్లింపుల గురించి ప్రత్యేక శ్రద్ధ చూపుతుంటాను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. భారత దేశము నుండి ఒక ఇన్స్‌పెక్టర్ ఇఖ్బాల్ గారిట్లు వ్రాసిరి. కామారెడ్డి జమాఅత్‌లో వక్ఫె జదీద్ చందా గురించి సూచించగా ఒక యువకుడు వెంటనే తన చందా మొత్తం చెల్లించెను. అనంతరం అదే రోజు అతనికి ఒక పెద్ద నగదు లభించుట గురించి సమాచారమందెను. ఇందుకు అతడు 8 సంవత్సరముల నుండి నిరీక్షించుచుండెను. ఇంత సుదీర్ఘ సమయము గడిచినందున ఆ నగదు లభించుననే ఆశ కూడ కోల్పోయిరి. ఆ నగదు లభించడమే కాక అతని తాత్కాలిక ఉద్యోగము కూడ పక్కా అయ్యెను. ఇందుకు వారు చాలా ఆనందపడి ఇట్లనిరి. ఇది అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేసినందున వెలువడిన మహిమ ఫలితమే. ఇక ముందు నేను ప్రతి సంవత్సరం నా 15 రోజుల వేతనం చందా వక్ఫె జదీద్‌లో చెల్లిస్తానని తెలిపిరి.

రోమానియా ముబల్లిఘ్ ఫహీమ్ గారిట్లు వ్రాసిరి. ఒక అహ్మది వృత్తి రీత్యా టైలరింగ్ చేసేవారు. క్రమం తప్పకుండా చందా చెల్లించేవారు. చాలా ఆనందము, వినమ్రతతో చందా చెల్లిస్తారు. చందా గురించి వారికి గుర్తు చేయించే అవసరము ఎన్నడు రాలేదు. వారిట్లు తెలిపిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము నేను చందా చెల్లించడం మొదలు పెట్టినప్పటి నుండి నా వద్ద గిరాకి ఎక్కువైనది. ఆదాయములో అల్లాహ్ తఆలా ప్రత్యేక శుభము కలుగుచున్నది. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఐరోపా దేశములలో వుంటున్నను, ప్రాపంచికములో జీవితము గుడుపుచున్నను అల్లాహ్ అహ్మదియ్యత్ వైపు తీసుకొచ్చెను. అనంతరం వారికి తన శుభములు ప్రసాదించి వారి విశ్వాసమును దృఢపరచెను.

భారత దేశము నుండి ఇన్స్‌పెక్టర్ సలీమ్ గారిట్లు వ్రాసిరి. జైపూర్ జమాఅత్‌లో ఒక అహ్మది మిత్రులు ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేయుచున్నారు. మీ ఆదాయమును బట్టి మీ చందా 5 వేల రూ॥లు వుండవలెనని గత సం॥ చందా వక్ఫె జదీద్ గురించి వారికి సూచించబడెను. నేను ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేయుచున్నాను ఇంత చందా ఎలా చెల్లించగలనని వారనిరి. అల్లాహ్ తఆలా కరుణించునని వారికి తెలుపబడెను. ఈ సం॥ వారిని మరల సంప్రదించగా వారు అదే పాఠశాలలో ప్రిన్సిపల్ కుర్చిలో కూర్చొనిరి. వారిట్లనిరి. చందా వలన అల్లాహ్ తఆలా ఎంతగా కరుణించెననగా నేను ఈ పాఠశాలను కొనుగోలు చేసినాను. ఇన్స్‌పెక్టర్ గారిట్లనిరి. ఇప్పుడు వారి వద్ద నాలుగు పాఠశాలలున్నవి. రేకులతో వున్న వారి గృహము ఇప్పుడు మూడంతస్థుల భవనముగా మారినది. అందులోని ఒక అంతస్థును వారు జుమా నమాజ్ కొరకు కేటాయించారు. అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేసినందుకు మాత్రమే వారికి శుభములు కలిగినవి. దీన వలన వారి విశ్వాసము కూడ చాలా పెరిగినది.

సదర్ లజ్న కెనడా ఇట్లు వ్రాసిరి. ఒక మజ్లిస్‌ను సందర్శించుచుండగా ఒక మహిళ ఇట్లు తెలిపెను. నా కెమార్తెకు పాఠశాల తరపున 80 డాలర్ల బహుమతి లభించినది. దానితో ఒక వస్తువు కొనాలని ఆ విద్యార్థిని భావించెను. కాని వక్ఫె జదీద్ కార్యదర్శి పిలుపు ఇచ్చినందున ఆ నగదును మొత్తం చందాలో చెల్లించినది. అల్లాహ్ తఆలా కూడ ఆ విద్యార్థిని ఎలా కరుణించెననగా మరుసటి రోజు అబ్దుస్సలాం సైన్స్ ఫేర్‌లో ఆ విద్యార్థికి ప్రథమ బహుమతి లభించెను. తద్వారా 300 డాలర్ల బహుమానము లభించెను. ఇలా అల్లాహ్ తఆలా ఆ అమ్మాయి విశ్వాసము, నమ్మకమును మరింత దృఢపరచెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడొక క్రొత్త ఆట *fortnight* (ఫోర్ట్ నైట్) మొదలైనది. కొందరు పిల్లలు దీనిలో చాలా పెద్ద నగదును కోల్పోతున్నారు. కావున తల్లిదండ్రులు, ఖుద్దాముల్ అహ్మదియ్య, అత్ఫాలుల్ అహ్మదియ్య

ఉపశాఖలు కూడ వారిని నివారించవలెను. ఎందుకనగా ఒక్కొక్క అడుగు తర్వాత ముందుకు వెళ్ళుటకు కార్డులు తీసుకుంటారు. ఇందుకు డబ్బులు ఖర్చు చేస్తారు. పిల్లలకు ఈ ఆట ఒక విషపూరిత వ్యసనంగా మారుచున్నది. వారి సమయము మాత్రమే వృథా కాక తప్పుడు ఆలోచనలు కూడ కలుగుచున్నవి. కొందరు తల్లిదండ్రులకు కూడ నష్టము కలుగుచున్నది. దీని నుండి దూరముండవలెను. అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేయాలని ప్రత్యేకంగా వఖ్ఫె జదీద్‌లో ఖర్చు చేయాలని అల్లాహ్ తఆలా సూచించిన విషయమును వారికి గుర్తు చేయుచుండవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. భారత దేశములోని కర్ణాటక రాష్ట్రము నుండి ఒక ఇన్స్‌పెక్టర్ గారిట్లు వ్రాసిరి. ఒక శిక్షణ శిబిరం నిర్వహించబడెను. అందులో నాయిబ్ నాజిమ్‌తో కలిసి నేను కూడ పాల్గొంటిని. నాయిబ్ నాజిమ్ గారు స్థానిక ముఅల్లిమ్ గారి గృహములో మాట్లాడుచుండగా ఈ సంవత్సరం కేరళలో తీవ్రమైన వర్షము వలన చాలా నష్టము వాటిల్లినది. అందుకే వఖ్ఫె జదీద్ చందా వసూలు విషయములో ఇబ్బందులు ఏర్పడుచున్నవి అని తెలిపిరి. అక్కడి నుండి తిరిగి వెళ్ళుచుండగా నాయిబ్ నాజిం గారు ముఅల్లిమ్ గారి పిల్లలకు ఒక్కొ వంద రూ॥ కానుకగా చెల్లించిరి. రెండవ సారి నేను ఆ జమాఅత్‌లో పర్యటించగా ముఅల్లిమ్ గారి ఇద్దరు కెమార్తెలు వారికి కానుకగా లభించిన ఆ 200 రూపాయలను వఖ్ఫె జదీద్‌లో చెల్లించిరి. వరద వలన కేరళలో పరిస్థితులు మంచిగా లేనందున మీరు మా తరపున ఈ చందాను స్వీకరించండి అని వేడుకొనిరి. చిన్న వయస్కులైనను వారి దృష్టిలో చందా ప్రాముఖ్యత ఎక్కువ యుండెను.

ఆస్ట్రేలియా జమాఅత్ అధ్యక్షులు ఇట్లు వ్రాసిరి. ఒక వినమ్రులైన మిత్రులు తమ చందా వఖ్ఫె జదీద్ చెల్లించిరి. కాని జమాఅత్ బకాయా చెల్లించుటకు వారిని మరల మేము కోరతిమి. అందుకు వారు పెద్ద నగదును చెల్లించిరి. మరుసటి రోజు వారు ఫోన్ చేసి చాలా భావోద్వేగముతో ఇట్లు తెలిపిరి. నేను వఖ్ఫె జదీద్‌లో చెల్లించిన చందాను అల్లాహ్ తఆలా నాకు ఒక్క రోజులోనే తిరిగిచ్చెను. నేను గత 3 సంవత్సరముల నుండి ఒక ఫుడ్ టెక్ ఒవె నడుపుచున్నాను. ఈ సారి చందా చెల్లించిన తర్వాత వచ్చిన గిరాకి గత మూడు సం॥లల నుండి ఎన్నడు రాలేదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను గత సంవత్సరపు కొన్ని వివరములు తెలుపుతాను. అల్లాహ్ తఆలా కృపానుసారము వఖ్ఫె జదీద్ 61వ సం॥ 31 డిసెంబర్ 2018 తేదీన ముగిసినది. ఇందులో అహ్మదియ్య జమాఅత్ సభ్యులు 91 లక్షల 34 వేల పౌండ్లు త్యాగము చేయు అనుగ్రహము పొందిరి. గత సం॥ కంటే ఇది 2 లక్షల 71 వేల పౌండ్లు అధికం. పాకిస్తాన్ తన స్థానమును నిలబెట్టుకొనెను. దానిని విడిచిన తర్వాత మొదటి 10 దేశములిట్లు గలవు. ఇంగ్లాండ్ ప్రథమ స్థానము, జర్మనీ రెండవ, అనంతరం అమెరికా గలదు. కెనడా నాలుగవ స్థానంలో గలదు. అనంతరం భారత దేశము, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్, అనంతరం ఘానా మరల మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్ గలదు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ సం॥ వఖ్ఫె జదీద్‌లో 17 లక్షల 32 వేల సభ్యులు పాల్గొన్నారు. ఈ సం॥ పెరిగిన వారి సంఖ్య ఒక లక్ష 23 వేలు.

వసూలు పరంగా భారత్‌లోని రాష్ట్రములు ఇట్లు గలవు. కేరళ, జమ్మూ కశ్మీర్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, వెస్ట్ బెంగాల్, పంజాబ్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్. వసూలు పరంగా భారత్‌లోని జమాఅతులు ఇట్లు గలవు. హైద్రాబాద్ ప్రథమ స్థానములో కాగా ఖాదియాన్ ద్వితీయ, పత్తాపిరియం, కాలికట్, కోల్కతా, బెంగళూరు, చెన్నై, కరుళాయి, రిషినగర్, ఢిల్లీ గలవు. పాల్గొన్న అన్ని దేశముల సభ్యుల ధనము, కుటుంబములో అల్లాహ్ తఆలా శుభము కలిగించి, భవిష్యత్తులో కూడ ఉన్నత త్యాగములు సమర్పించుటకు అనుగ్రహించుగాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................................

..............................................................................................

..............................................................................................